శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సొంతపూచికత్తుపై టిడిపి నేతలను విడుదల చేసిన పోలీసులు




**కావలి, జూన్ 25 ప్రభాతవార్త** కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదును పురస్కరించుకొని అరెస్ట్ చేసిన టిడిపి నేత మాలేపాటితో పాటు 41 మంది నాయకులను సొంతపూచికత్తుపై పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చారు. నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసిన పోలీసులు సబ్‌జైలుకు తరలించే విషయంలో గంటల పాటు హైడ్రామా కొనసాగింది. సబ్‌జైలుకు పోయేందుకు కూడా టిడిపి నేతలు సిద్ధమైన నేపథ్యంలో ఎట్టకేలకు పోలీసులు పలువురితో చర్చల మీద చర్చలు చేసి స్టేషన్ బెయిల్‌తో టిడిపి నేతల్ని వదిలిపెట్టారు. ఈ సందర్భంగా విడుదలైన మాలేపాటి టు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడారు. అక్రమంగా రోజుకు 500 ట్రిప్పులు గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని అడ్డుకోవాలని అధికారుల్ని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కనుసైగల్లో ఈ అక్రమ గ్రావెల్ దందా నడుస్తుందన్నారు. అక్రమ గ్రావెల్ తరలింపుకు అడ్డుకట్ట వేసేంత వరకు పోరాటం సాగిస్తూనే వుంటానని మాలేపాటి హెచ్చరికలు చేశారు. అరెస్ట్‌లకు భయపడేది లేదన్నారు. ఏమి తప్పు చేస్తే అరెస్ట్ చేశారో అధికారులు ఆలోచించుకోవాలన్నారు. ఆయన వెంట టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి తీర్ధం పుచ్చుకున్న కోడూరు భక్తవత్సలరెడ్డి



**బుచ్చి జూన్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో వైసిపి నాయకుడు కోడూరు భక్తవత్సలరెడ్డి మరికొంతమంది ఆయన,అభిమానులు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కోవూరు నియోజవకర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సమక్షంలో వైసిపిని వదిలి టిడిపి కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున ముంబాయి రహదారి నుండి ర్యాలీ ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు.అనంతరం బహిరంగ సభను నిర్వహించారు.ఈకార్యక్రమంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కోడూరు భక్తువత్సల్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పోలంరెడి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు భక్త వత్సలరెడ్డి టిడిపిలో చేరడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.భక్తువత్సల్‌రెడ్డి పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని అన్నారు.2019లో యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి నమ్మక్రోహం చేసి పార్టీ మారాడని ఆయన విమర్శించారు.కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిపోయి ప్రస్తుతం పార్టీలోకి వచ్చేందుకు దొడ్డి దారులు వెతుకుతున్నాడని ఆయన ఎన్ని దొడ్డి దారులు వెతికినా పార్టీలోకి రానిచ్చే ప్రసక్తే లేదని అన్నారు.పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు.2024 ఎన్నికలలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని అన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, రైతువిభాగం జిల్లా అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, కొడవలూరునాయకులు మదన్,అమరేంద్రరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణా, నాయకులు వింజం రామానాయుడు, తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,దుగ్గిశెట్టి హరినాద్,జొన్నవాడనాయకులు సర్పంచ్ పెంచల య్య, ఉమయ్యస్వామి,రేబాల నాయకులు కోటి, వల్లూరు శ్రీనివాసులు, యువత నాయకులు వింజం మహేష్ నాయుడు మైనార్టీ నాయకులు షబ్బీర్,ఖాదర్‌భాషా,పెద్దఎత్తున టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవాణిలో రూ.100కోట్లు దోపిడి




నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రత్యేక దర్శనమైన శ్రీవాణిలో ప్రభుత్వం రూ.100కోట్లను దోచుకుందని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చి.రాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చి మాట్లాడుతూ ప్రత్యేక దర్శనాల పేరుతో స్వామి వారి కోట్లాది రూపాయలను దారి మళ్ళిస్తున్నారని ఆరోపించారు. దీనిపై టీటీడీ విడుదల చేసిన శ్వేత పత్రంలో దేవాదాయ శాఖ ద్వారా ధనాన్ని ఖర్చు చేశామని అందులో తెలపడం జరిగిందన్నారు. టీటీడీ స్వయం పాలక సంస్థని దానిపై విచారణ చేసే అధికారం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు టీటీడీ కూడా టెండర్ల ద్వారా పిలుస్తారన్నారు. వైసీపీ ఏర్పడిన తరువాత శ్వేతపత్రంలో లబ్దిదారుల పేర్లను ఎందుకు విడుదల చేయకుండా టీటీడీ ఎందుకు గోప్యంగా ఉంచిందో తెలపాలని రాంప్రసాద్ కోరారు. మాకు విచారణలో సుమారు నూరు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఈ అవినీతిపై వెంటనే సంబంధిత అధికారులు విచారణ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ అధి కారంలోకి వచ్చిన నాటి నుండి శ్రీకాకుళం, అంతర్వేది, అన్నవరం, కనకదుర్గమ్మ గుడిలో వెండి సింహాలు దొంగతనానికి గురి కావడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేవాలయాల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. దేవాలయాలపై వస్తున్న ఆదాయాలు ఎక్కడికి పోతున్నాయో అర్ధం కాని పరిస్థితిల్లో ప్రజలున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బ్రాహ్మణ సంక్షేమ శాఖ, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి రూ.280 కోట్లను వారి అభ్యున్నతికి ఖర్చు చేయడం జరిగిందని వెల్లడించారు. రూ.50కోట్లతో క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. తద్వారా వేలాదిమందికి ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత టీడీపీదేనన్నారు. గతంలో 54వేల సభ్యత్వ నమోదులు చేశామని, వైసీపీ ఏర్పడినంతరం కనీసం 8వేల సభ్యత్వాలను పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. నాలుగున్నరేళ్ళలో ఆసొసైటీ ఎక్కడ ఉందో కూడా తెలియదని, బడ్జెట్‌లో మాత్రం రూ.800కోట్లు బ్రాహ్మణ కార్పొరేషన్‌కి విడుదల చేశామని ప్రభుత్వం లెక్కలను చూపుతోందన్నారు. ఖర్చు చేసింది శూన్యమని, ఆ నిధులను నవరత్నాలకి మళ్లించారని ఆయన వివరించారు. గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్లలోనే అమ్మఒడి పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. వేదపఠనం చేసే పిల్లలకు స్టైఫండ్‌లు అందించామని అన్నారు. కార్పొరేషన్లో నిధులు లేవు, జీతాలు మాత్రం ఆన్‌లైన్‌లో వేస్తున్నారని, బ్రాహ్మణ కార్పొరేషన్‌ని జగన్ నిర్వీర్యం చేశాడన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణుల ఆస్తులను కూడా కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏది ఏమైనా ఇలాంటి సమస్యల నుండి బయటపడాలంటే బ్రాహ్మణులందరూ కలిసికట్టుగా ఉండి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే మన హక్కులను మనం కాపాడుకోగలమన్నారు. మనకు రక్షణ కలగడమే కాకుండా మనకు సంక్షేమాన్ని చంద్రబాబు నాయుడు అందించగలదన్నారు. రాష్ట్రంలో సిక్సీ దేవాలయాలు ఉన్నాయని అందులో పూజారులకి దేవాదాయ శాఖ వేతనాలు చెల్లించదని దేవాలయాలకు ఉన్న భూముల పంటలు చేతికొస్తే మాకు జీతాలు ఇస్తారని పూజాలు తెలపడం జరిగిందన్నారు. ఇలాంటి అనేక సమస్యలు ఎన్నో ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి ఒకటే మార్గమని అది టీడీపీని అధికారంలోకి తీసుకురావడమేనన్నారు. ఈ సమావేశంలో ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తడకపల్లి.సుధారాణి, సాయిరాం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు స్మశాన వాటికలో అస్తిపంజరం కలకలం



**బిట్రగుంట, జూన్ 25 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరా వుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామ స్మశాన వాటికలో ఆదివారం అస్తిపంజరం కలకలం రేపింది. గ్రామ స్మశాన వాటికలో చేపలో చుట్టివున్న అస్తిపంజరాన్ని స్థానికులు గమనించారు. ఈ ఘటనపై పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సమీపాన అటవీ ప్రాంతం వుండటంతో ఎవరైనా హ త్య చేసి చేపలో చుట్టి స్మశాన వాటికలో పడవేశారేమోనని పలు పుకార్లు వస్తున్నాయి. ఈ ఉదంతంపై పోలీసులు రంగ ప్రవేశం చేసి సమగ్ర దర్యాప్తు చేస్తే కాని వెలుగులోకి వచ్చే అవకాశం లేదు.

# నెల్లూరులోనే ఆనం రాజకీయ చరిత్ర ముగింపు

### ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే అనిల్ సవాల్

### అనిల్ వాడి వేడి విమర్శలు

**నెల్లూరు సిటీ,జూన్25,ప్రభాతవార్త** నెల్లూరులో ప్రారంభమైన ఆనం రామ్‌నారాయణరెడ్డి రాజకీయ చరిత్రను రానున్న ఎన్నికల్లో ఇక్కడే ముగిం చేస్తానని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే,మాజీమంత్రి అ నిల్‌కుమార్‌యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.2024లో ఎమ్మెల్యే అనిల్‌కి వైసీపీ నుంచి టికెట్టు రాదని ఎమ్మెల్యే అనిల్ పార్టీ వీడుతున్నారని సొంత పార్టీ నుంచి అదేవిధంగా ప్రతిపక్షాల నుంచి వస్తున్న ప్రచారాలకు ప్రతిస్పందనగా తాను వైసీపీలోకి కొనసాగుతానని టికెట్టు పొంది తిరిగి ఎమ్మెల్యే గా గెలుస్తానని ప్రకటిస్తున్నారు.ఇటీవల నెల్లూరులో జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా ఎమ్మెల్యే అనిల్ స్వపక్షం,ప్రతిపక్షనేతల నుంచి తీవ్ర ఆరోప ణలు ఎదుర్కొంటున్నారు.వారందరికీ తన సైలితో స మాధానం ఇస్తున్నారు.ఇందులో భాగంగానే నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.40ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని 40ఏళ్ల వయసున్న తనతో నెల్లూరు సిటీలో రానున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు.ఎక్కడైతే ఆనం రాజకీయ చరిత్ర ప్రారంభమైందో ఆ నెల్లూరులోనే ముగించేస్తానని ఘాటుగా వ్యాఖ్యానించారు.రానున్న ఎన్నికల్లో టిడిపి తరుపున ముందు టికెట్టు పొందాలని ఎద్దేవా చేశారు.అనుభవం కానీ పరిపాలన సామర్థ్యం కానీ లేని నారా లోకేష్‌ను నమ్ముకుని టిడిపినేతలు రానున్న ఎన్నికల్లో గెలుస్తామని కలలు కంటున్నారన్నారు.నెల్లూరు నగర నియోజకవర్గ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని తనను అడిగిన మాజీ మంత్రి టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఏమిఅభివృద్ధి చేశారో ముందు చెప్పాలన్నారు.ఒక్కసారైనా ఎన్నికల్లో గెలవని బీదా రవిచంద్రకు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా ఉన్న తనపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు.తాత,తండ్రి చరిత్ర చెప్పుకునే నారా లోకేష్‌ను విమర్శించే అర్హత తనకు ఉన్నదన్నారు.



# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మర్రిపాడు, జూన్25ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం పొంగూరు మాలిచేలలో నిర్వహించిన శ్రీఅచ్చమాంబ పేరంటాల దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్లచే బండలాగే పోటీలను ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. గత 10రోజులుగా అచ్చమాంబ పేరంటాలు దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పొంగళ్ళు పెట్టి బండలాగు పోటీలను నర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, బ్రహ్మోత్సవ నిర్వాహకులు ఆలయ సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి - కూర్మానాథ్



మర్రిపాడు, జూన్25ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని సద్విని యోగం చేసుకో వాలని జాయింట్ కలెక్టర్ రో నంకి కూర్మానాథ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చుంచులూరు , అల్లంపాడు గ్రామాల్లో జరుగుతున్న జగనన్న సురక్ష పదకం సర్వేను జెసి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాల యాల పరిధిలోని ప్రతి కుటుంబంలో వారికి అవసరమైన పలు రకాల సర్టిఫికేట్లను, సేవలను వాలంటీర్ల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. ఇందుకోసం మండలాల్లోని సచివాలయాల పరిధిలోని ఒక నిర్దిష్ట గ్రామసభను నిర్వహించి ఈ గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికి వారికి అవసరమైన సర్టిఫికేట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆ కుటుంబానికి అవసరమైన సర్టిఫికేట్లను గుర్తించి వారినుంచి వివరాలు సేకరించాలన్నారు. త్వరితగతిన వారు అడిగిన సర్టిఫికేట్లను మండల స్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేయాలన్నారు. అధికారుల సమన్వయంతో లబ్ధిదారులకు అవసరమైన సర్టిఫికేట్లను సిద్ధం చేసి వారికి కేటాయించిన గ్రామసభల్లో పంపిణీ చేయాలని ఆయన స్థానిక ఇన్‌చార్జ్ తహసిల్దార్ ఆనందరావ్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో చుంచులూరు విఆర్ఒ ఎం.రమణయ్య, అల్లంపాడు విఆర్ఒ ఎస్.వెంకటేశ్వర్లు, రెండు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు అభివృద్ధికి ఎడిఎఫ్ ద్వారా ప్రణాళికలు - ఎమ్మెల్యే



**ఆత్మకూరు,జూన్25ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వాఆర వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఈ ఎడిఎఫ్ దా ్వరా బయట ప్రాంతాల్లో ఉన్న మన నియోజకవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తల సహాయ సహకారాలు తీసుకొని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కరటంపాడు సచివాలయం పరిధిలోని కరటంపాడు, సాతానుపల్లి, శ్రీనివాసపురం గ్రామాల్లో ఆయన ముమ్మరంగా పర్యటించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేదల ఆర్థికాభివృద్ధిని కాంక్షిస్తూ అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనకు సమస్యలను విన్నవించగా వెంటనే ఆయా శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం సర్వే ప్రస్తుతం జరుగుతుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పక్షాలు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమం , అభివృద్ధి కార్యక్రమాలను గమనించి మాట్లాడాలని , రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి , సంక్షేమం కోసం మీరు సలహాలు ఇచ్చినా స్వీకరిస్తామని అంతేకానీ అవాస్తవ ప్రచారాలు చేయవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనర్శింహం, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, రూరల్ జెసిఎస్ కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి,కరటంపాడు సచివాలయ పరిధిలోని వైసిపి నాయకులు రమేష్‌నాయుడు, ప్రసాద్‌రెడ్డి, షేక్ రఫి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో వైసీపీలో ప్రకంపనలు

### మాదకద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్రా

**నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసీపీలో ప్రకంపనలు మొదలైయ్యాయని, ఆ పార్టీ నేతల్లో భయాందోళనలు నెలకొన్నాయనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదని వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం.రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణరెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ పాదయాత్రకు సంఘీభావంగా తరలివస్తున్న జనసందోహాన్ని చూసి వైసీపీ నేతలు ఏం మాట్లాడాలో అర్ధం కాని పరిస్థితుల్లోకి వెళ్ళిపోయి, స్వపక్షం విపక్షం అనే తేడా లేకుండా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు వారి ఇష్టప్రకారం మాట్లాడుతున్నారన్నారు. సాధారణంగా ఒక పార్టీ నేతలు మరో పార్టీ నేతలపై విమర్శలు చేస్తారని, కానీ వైసీపీకి చెందిన నేతలు అదే పార్టీకి చెందిన నేతలు, వారి కుటుంబంలోని మహిళలను గురించి మాట్లాడుతుండడం వారి నీచ సంస్కృతికి అద్దం పడుతోందన్నారు. ఇప్పటి వరకు నెల్లూరు రాజకీయాల్లో ఇలాంటి మునుపెప్పుడూ చూడలేదని రామనారాయణరెడ్డన్నారు. ఎన్నికల్లో సీటుకి పోటీ వస్తున్నారనే నెపంతో కుటుంబంలోని మహిళలపై అభాండాలు వేయడం అర్ధరహితమన్నారు. ఇది సరైన పద్ధతి కాదని, రాజకీయాల్లో ఉన్నప్పుడు రాజకీయంగా ఎదుటి వ్యక్తిని ఎదుర్కోవాలే కాని మరోలా ప్రత్యర్ధిని దెబ్బతీయ్యాలను కోవడం వారి చేతకానితనానికి ఇదే నిదర్శనమన్నారు. నగర ప్రజలకి ఎవర్ని ఎక్కడ పెట్టాలో తెలుసన్నారు. ప్రతిపక్షాల విమర్శలను సరిదిద్దుకోవాలే కాని, బూతు పంచాంగం అనిల్‌కుమార్ సరికాదని హితవు పలికారు. వైసీపీ టీడీపీ ఎమ్మెల్యేలను ముగ్గురిని మీ పార్టీలో చేర్చుకున్నారు మరి మీరు వారి చేత రాజీనామా చేయించారా అనిల్ అని ప్రశ్నించాడు. అనిల్ నీలాగా అక్రమ సంపాదన కోసం ఏవరిని పడితే వారిని తిట్టే సంస్కా రవంతం లేనివాడిని కాదన్నారు. నాపై పోటీ చేసి గెలవమని అనిల్ అంటున్నాడని దానికి ఎవరికి సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం తనకి లేదన్నారు. ఇప్పటికే ఆరుసార్లు నేను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడ నుండి పోటీకి చేస్తానని, అది నెల్లూరు నగరమా, లేక మరో నియోజకవర్గమా అనేది చంద్రబాబుపై ఆధారపడి ఉంటుందన్నారు. పోటీ చేయకుండానే జిల్లాలో అన్ని నియోజకవర్గాల గెలుపుకోసం పనిచెయ్యమన్నా తాను సిద్ధంగా ఉన్నానని రామనారాయణరెడ్డి వెల్లడించారు. తొలిసారిగా రాజకీయాల్లోకి వచ్చాక రాజకీయ జీవితం నెల్లూరుతోనే ప్రారంభం అయిందని, అవకాశం ఉంటే నెల్లూరు నుంచే పోటీ చేసి, నీ కోరిక కూడా నెరవేర్చేందుకు సిద్ధమని, నీకు నగరం సీటు జగన్ ఇస్తాడో లేదో తేల్చుకోవాల్సింది నువ్వే అనిల్ అని ఆనం చురకంటించాడు. ఈ జిల్లా రాజకీయ ప్రెస్‌మీట్లు చూసి ప్రజలు టీడీలు కట్టేసే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు జరిగే అన్యాయానికి అండగా నిలబడటానికి టీడీపీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. జగన్ చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలను చంద్రబాబు ప్రధాన యాత్ర కొనసాగుతుందని, మరో పక్క అనైతిక చర్యలను బయట పెడతూ పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర సాగుతోందని వాటికి కూడా ప్రజాదరణ విశేషంగా వస్తూండడంతో వైసీపీ భయాందోళనలకు గురి అవుతోందన్నారు. మీకు దమ్ముంటే టీడీపీలో గెలిచి మీపక్కన ఉన్నవారిని రాజీనామా చేయించి అప్పుడు నన్ను అడగమని ఆనం అన్నారు. లోకేష్ పాదయాత్ర జిల్లా వదిలిపెట్టి పోయేలోపే ఈ జిల్లాలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. జిల్లాలో అవినీతి, మాదకద్రవ్యాలు, అక్రమాలకు అడ్డాగా తయారైందన్నారు. గంజాయి మత్తు నుంచి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు వారిని ప్రోత్సాహిస్తుండడం దారుణమన్నారు. అక్క అవకాశం అని చెప్పి, ఆ అవకాశంతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తోందని, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలకు కేంద్రంగా మార్చేసిందని ఆనం ఆరోపించారు.

## బుచ్చిలో ప్లాస్టిక్ కవర్లపై మున్సిఫల్ సిబ్బంది దాడులు



**బుచ్చి జూన్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశానుసారం ప్లాస్టిక్ కవర్లపై మున్సిఫల్ సిబ్బంది దాడులు నిర్వహించారు .టిపిన్ దుకాణాలలో, కూరగాయల దుకా ణాలలో,చిల్లరంగళ్ళలో ప్లాస్టిక్ కవర్లు వాడుతుంటే వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లు వాడడం మాని వేయాలని గుడ్డ సంచులు దుకాణాలలోకి తెచు ్చకోవాలని సూచించారు.అలాగే టిపిన్ అంగడి వాళ్ళు అరటిఆకులలో టిపిన్ పెట్టాలని అలా పెడితే ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని కమీషనర్ సూచించారు.ఈకార్యక్రమంలో మున్సి ఫల్ సిబ్బంది ఉన్నారు.

## లోకేష్‌ని ఓరేయ్ అంటే జగన్‌ని ఏరా అంటా

**నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం** మా యువ నాయకుడైన లోకేష్‌ను మరోసారి ఓరేయ్ అంటే తిరిగి మేము ఏరా జగన్ అని అంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర విమర్శించారు. ఆదివారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న బీద నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. అనిల్‌కుమార్ సమస్య ఏమిటో ప్రజలు, టీడీపీ, వామపక్షాలకు కూడా అర్ధం కావడం లేదన్నారు. ఈ జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో కూడా ఏవ్యక్తి గురించి కూడా ఇప్పటి వరకు తాను హద్దుమీరి మాట్లాడిన దాఖలాలే లేవని బీద చెప్పారు. అనిల్ అనేక సందర్భాల్లో ఆయనను చూశాం, నిన్నటి రోజున పాదయాత్రలో లోకేష్ గురించి మాట్లాడిన భాష అనిల్ తీరు చూశాకే తాను తిరిగి మాట్లాడడం జరిగిందన్నారు. మీరు హద్దులు దాటితే, ఒక రాజకీయ పార్టీగా నాయకుడిని గురించి అసభ్యపదజాలంతో దూషిస్తే తామూ హద్దులు మీరాల్సి వస్తుందన్నారు. ఆయన మంచి నాయకుడే మేము దానికి ఏకీభవిస్తామంటూనే, అదృష్టవంతుడు, చాలా శక్తివంతుడు, ధౌర్యవంతుడు అందుకే రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యాడు, ప్రజల్లో నుండే గెలిచాడు, అందుకు మేమేమి కాదనలేదని ఏద్దేవా చేశాడు. ఇరిగేషన్ శాఖామంత్రిగా అనిల్‌కి వచ్చినా ఆయన ఏమి చేశాడో చెప్పాలని కోరారు. రారా పోరా అంటే మేము కూడా అలాగే పిలుస్తామన్నారు. బలహీన వర్గాల వారికి మంత్రి పదవి వచ్చిందని అందరూ ఎంతో సంతోషించారు. ఇరిగేషన్‌లో చిన్న పని చేసినట్లు ఎక్కడైనా ఉందాని ఆయన ప్రశ్నించారు. మాగురించి మా పార్టీ, యువగళం గురించి అనిల్ మాట్లాడడని, నావల్ల టీడీపీ నష్టపోయిందన్నాడని అనిల్ గెలిచి, మంత్రి అయ్యి ఏమి ఒరగబెట్టాడో చెప్పాలన్నారు. ఏనాడైనా ఇరిగేషన్ మంత్రిగా ఈ అవసరాలు తీర్చమని చెప్పారా, నీ మిత్రుడు రామిరెడ్డికి అయితే పనులు చేస్తావా, జిల్లాకి ఏమి చేశావో చెప్పమని బీద అన్నారు. వైసీపీ నేతలను కూడా అనిల్ మాట తీరే ఆయనను దూరంగా ఉంచారన్నారని రవిచంద్ర వివరించారు. రామనారాయణరెడ్డి గురించి విమర్శించు వ్యక్తిగతంగా మరో వ్యక్తి గురించి కుంటివాడు అని మాట్లాడడం సరికాదని హితవు పలికారు.

## గురుపౌర్ణమి కోసం సాయి సేవకులు బిక్షాటన



**బిట్రగుంట, జూన్ 25 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో జులై 3వ తేది గురుపౌర్ణమిని పురస్కరించుకొని సాయి సేవకుల ఆధ్వర్యంలో ఆదివారం బిక్షాటన చేశారు. బోగోలు పంచాయతీలోని పలు వీధులలో రెండు రోజుల పాటు ఈ బిక్షాటన కొనసాగించి దీని ద్వారా సేకరించిన ఫలసరుకులు, బియ్యం తదితర వస్తువులను గురుపౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపడతారని మందిర నిర్వాహకులు డాక్టర్ ఆనంద్‌సాగర్ తెలిపారు. భక్తులు తమకు తోచిన సహాయ సహకారాలు బిక్షాటనకు వచ్చే సాయిసేవకులు అందించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## బొందిలి కులస్తుల అభ్యున్నతికి పాటుపడతా



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త** బొందిలి కులస్తుల అభ్యున్నతికి పాటుపడతానని బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్ తెలిపారు.కావలి పట్టణ బొందిలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎవిఎస్ కళ్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘ కార్యవర్గ సమావేశం, బొందిలి వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమాలకు కిషోర్‌సింగ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కులస్తులందరూ ఐక్యమత్యంగా వుండాలని కోరారు. ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పలు విషయాలపై సంఘం బాధ్యులు చర్చించారు. జులై 9వ తేది కావలిలో కావలి పట్టణ బొందిలి సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమాలలో దాదాపు 200 మంది బొందిలి కులస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బొందిలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణసింగ్, కావలి పట్టణ అధ్యక్షులు ఆర్.బి.నాగరాజుసింగ్, నెల్లూరు నగర అధ్యక్షులు శ్రీనివాస్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకల్లో బొల్లినేని



**వింజమూరు,జూన్25ప్రభాతవార్త:**వింజమూరు మండలం శంఖవరం పంచాయతీపరిధిలోని వెంకటాద్రి పాళెంకు చెందిన బత్తల బాలమురళి–బాలమ్మల కుమార్తె ఓణీల వేడుకలకు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావ్ హాజరయ్యారు. ఓణీల వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఉదయగిరిమార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, కొండపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్టుకొమ్మ - తృటిలో తప్పిన ప్రమాదం



వింజమూరు,జూన్25ప్రభాతవార్త: వింజమూరు లలితా రైస్ షాప్ ఎదురుగా ఉన్న నేరేడు చెట్టు కొమ్మ ఆదివారం సాయంత్రం చిన్నపాటి గాలికి విరిగి రోడ్డుపై పడింది. అటుగా ద్విచక్రవాహనదారులు కొమ్మవిరుగుతున్న సమయంలో వచ్చిన శబ్దాన్ని గమనించి పక్కకు వెళ్ళారు. ఆసమయంలో బస్సు వచ్చి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని వాహనదారులు చర్చించుకుంటున్నారు.

## కాకర్ల ట్రస్ట్ సేవలను కొనియాడిన లోకేష్



**వింజమూరు,జూన్25ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలో అలుపెరుగని సేవా కార్యక్రమాలను చేపడుతున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ చైర్మెన్ కాకర్ల సురేష్‌ను తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్రలో తనను కలిసేందుకు వచ్చిన సురేష్‌ను అభినందించారు. గడిచిన సంవత్సరం కాలం నుండి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేపడుతూ పేద ప్రజలకు చేరువకావడం పట్ల ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలను పేద ప్రజలకు అందించాలని , ట్రస్ట్ సేవలు మరింతముందుకు సాగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయని సురేష్ తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ ఉద్యోగులు సమిష్టి కృషి చేయాలని ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## యువత పెడదారిన పయనించవద్దు



**కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త :** రాత్రి వేళల్లో రహదారిపై సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖపరంగా కఠిన చర్యలు తప్పవని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఈ విధమైన వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో దూమపానం చేసే వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## విద్యార్ధులకు పుస్తకాలు,స్టేషనరి వస్తువుల వితరణ



**నెల్లూరు,జూన్25 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్దానిక బాలాజీనగర్ ఏఆర్‌డివిఓ అందులపాఠశాలలో చదువుతున్న సుమారు 40మంది అబాగ్య చిన్నారులకు ఆదివారం బిఈఎస్ ఆధ్వర్యంలో పుస్తుకాలు, పెన్నులు,పెన్సిల్స్, వంటి స్టేషినరీ వస్తువులతోపాటూ నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బిఈఎస్ నిర్వాహకులు భార్గవ్ రామ్ మాట్లాడుతు 40మంది విద్యార్ధులకు 500కుపైగా పుస్తకాలను, 100కేజీల బియ్యాని అందించటం జరిగిందన్నారు. తమ సంస్థ ద్వారా ఉద్యోగాలు పొందిన పూర్వవిద్యార్ధుల సహకారంతోనేడు ఈ సేవా కార్యక్రమానలు నిర్వహించటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఈ విద్యార్ధులకు యూనీఫారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యఅతిధులు పూజిత, ఇమ్రాన్‌లు మాట్లాడుతు పేద, అంధ విద్యార్ధులకు సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంశీర్,శభాజ్, మోనీష్, మస్తాన్, తేజస్విని, అరుణ,అశ్విని, లాలస,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఐఎస్‌బి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,జూన్25 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్ధానిక మినిబైపాస్‌లో ఎఐఎస్‌బి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్.చైతన్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతు రాష్ట్రంలో రోజు రోజుకూ విద్యారంగ సమస్యలను జఠిలమౌతున్నాయన్నారు. వాటి పరిష్కారం కోసం తమ సంస్థ అఖిలభారత విద్యార్ధి బ్లాక్ తరపున ఉద్యమాలు తీవ్రతరం చేయనున్నామన్నారు. 1951 జూన్25న సోషలిజం, శాంతి, అభ్యుదయం నినాధంతో నేతాజీ సుబాస్‌చంద్రబోస్ స్ధాపించిన ఎఐఎస్‌బినేటికి అనేక సమస్యల సాధనకోసం అనుపెరుగని పోరాటాలు సాగించి విజయకేతనం ఎగురవేసిందన్నారు. నేడు తమ సంస్థ 73వ వసంతంలోకి అడుగుపెట్టందని, నేతాజీ ఆశయసాధనకోసం తమ సంస్థ పరిచేస్తుందన్నారు. అనంతరం నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాకీ,నరేంద్ర, హర్ష, రహమతుల్లా, కార్తీక్, వినయ్, రాజేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు శిథిలం - కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఇది పరిస్థితి

### - ఎస్పీ గారూ.. ఓ సారి దృష్టి సారించరా..



**కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త :** దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను పోలీస్‌స్టేషన్ వద్ద భద్రపరుస్తారు. అయితే ఏళ్ళ తరబడి సంబంధిత వ్యక్తులకు వాటిని అప్పగించపోవడం వాటిని తీసుకోకపోవడంతో తప్పుపట్టి శిథిలమవుతున్నాయి.ఈ పరిస్థితి కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నెలకొంది. ఆయా కేసులకు సంబంధించి వ్యక్తుల అరెస్టు చూపించడం వారు బెయిల్ పొంది ఇళ్ళకు వెళ్ళిపోవడం జరుగుతుంది. కాని ప్రమాదానికి గురైన వాహనాలను అక్కడే వదిలివేయడంతో అవి ఎందుకు పనికిరాకుండా తుప్పు పడుతున్నాయి. కేసులు పరిష్కారం అయిన సంబంధిత వ్యక్తులు తీసుకోకపోవడంతో అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇప్పటికైనా అటువంటి వాటిని జిల్లా అదికారుల సూచనల మేరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. సంబంధిత శాఖాధికారులు సంబంధిత వాహనాలపై దృష్టిసారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై కోవూరు ఎస్‌ఐ ని వివరణ కోరగా కొన్ని వాహనాలకు సంబంధించి కేసు నడవంతో వాటిని సంబంధిత వ్యక్తులకు అందచేయలేకున్నామన్నారు. పరిష్కారం అయిన వాటిని సంబంధిత లబ్దిదారులకు తప్పక అందచేసేలా చర్యలు తీసుకొంటామన్నారు.

## కూలితే గాని స్పందించరా?





**కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త :** తిక్కన నడయాడిన పాటూరు గ్రామంలోని బాలుర సాంఘీక సంక్షేమ వసతి గృహం పూర్తిగా మరమ్మత్తులకు గురై జీర్ణ వస్థకు చేరుకొంది. దీంతో ఈ వసతి గృహంలో ఉన్న విద్యార్థుల ంతా పక్కనే ఉన్న స్టడీ రూమును ఉపయోగించుకొంటూ అవస్థలు పడుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఒకవైపు వసతిగృహంలోని విద్యార్థులకు అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నాం అంటూ వేదికలు ఎక్కి వాగ్ధానాలు చేస్తున్న ప్రజా ప్రతినిధులకు కూలే స్థితిలో ఉన్న పాటూరు సంక్షేమ వసతిగృహం కానరాకపోవడం గమనార్హం. మొత్తం ఈ వసతిగృహంలో 35 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ఈ వసతి గృహంలో ఉన్న 8గదులు పూర్తిగా పెచ్చులూడిపోయి ఎప్పుడూ కూలిపోతుందో అనే విధంగా తయారై ఉంది. కొన్ని గదుల్లో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు కాలం వెళ్ళదీస్తున్నారు.ఇటివల కోవూరులోని బిసి బాలి కలవసతి గృహంలో స్లాబు పెచ్చులూడి విద్యార్దునులకు గాయాలు కూడ అయ్యాయి తృటిలో బారి ప్రమాదం తప్పింది. మరల అటువంటి పరిస్దితి రాకుండా జిల్లాదికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలసిన అవసరం ఎంతైన ఉంది.

**నాడు–నేడుతోనైనా ..**రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఇటువంటి వసతి గృహాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ వసతి గృహం 100 నుంచి 150 మంది విద్యార్థులతో కళకళలాడేది. ప్రస్తుతం కూలే పరిస్థితి ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వసతి గృహంలో తమ బిడ్డలను చేర్చేందుకు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ వసతి గృహాల్లో కూలే స్థితిలో ఉన్న గదులను తొలగించి నూతన గదులు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇలా ఉంటే మా బిడ్డలు పరిస్థితి ఎలా ఇటీవల కాలంలో పాటూరు వసతిగృహంలో విద్యార్థులను చేర్పించేందుకు వచ్చిన తల్లిదండ్రులు కూలే స్థితిలో ఉన్న వసతిగృహాన్ని చూసి భయాందోళనకు గురయ్యారు. ఇటువంటి వసతిగృహంలో మా బిడ్డలను చేర్పిస్తే వారి ప్రాణాలకు ఇబ్బందవుతుందన్న ఉద్దేశ్యంతో వేరే వసతిగృహానికి తీసుకువెళ్ళుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలే స్థితిలో ఉన వసతిగృహాన్ని తీసి వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఎస్‌డబ్ల్యువో ప్రభాతవార్త వివరణ కోరగా ఈ విషయాన్ని ఇది వరకే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.

## అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా



**కొండాపురం, జూన్ 25 ప్రభాతవార్త** ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలైన సంఘటన కొండాపురం మండలంలో చోటుచేసుకుంది. ఆదివారం కొండాపురం ఎస్ఐ ఖాజావలి తెలిపిన వివరాల మేరకు మండలంలోని రేణమాల గ్రామానికి చెందిన అల్లాబక్షు, ఖాజాలు భీమవరపాడు నుండి సాయిపేట మార్గమధ్యంలోని మలుపు వద్ద బోర్డును ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వారిలో ఒకరి తలకు తీవ్ర గాయంకావడం, మరొకరికి చెయ్యి విరగడంతో ఇరువురిని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంజీవనీ ఆరోగ్యరధ వ్యాదినిర్ధారణ పరీక్షలు



**జలదంకి,జూన్25,ప్రభాతవార్త:** అందరికి ఆరోగ్యమస్తు నినాదంతో కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవనీ ఆరోగ్యరధం జలదంకి మండలంలో నిర్వహిస్తున్నవ్యాదినిర్ధారణ పరీక్షలు ఆదివారం కేశవరంలో చేపట్టారు.ఉదయం నుంచి స్తానకి రచ్చబండ సెంటర్‌లో రోగులకు డాక్టర్లు పరీక్షలు చేశారు.వ్యాదులపై అవగహన కల్పించారు.రోగాలు రాకముందునుంచి ఆరోగ్యపట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలు రాకాల వ్యాదులతోపాటు కంటి పరీక్షలు చేశారు.ఉచితంగ మందులు అందజేశారు.ఈశిబిరానికి విశేష స్పందన కనిపించింది.గ్రామ టి.డి.పి నాయకుడు చిన్నబ్బయ్య రోగులను దగ్గరుండి ఆరోగ్యరదం వద్దకు తీసుకురావడంవారికి పరీక్షలు చేయించడంలో సహాయపడడంపై పలువురు ఆయన సేవలను కొనియాడారు.అదేసమయంలో మంచి మనసుతో పల్లె ప్రజల బాగుకోసం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ మంచి నిర్ణయం తీసుకొని సేవలందించండం ఎంతైనా హర్షనీయమని కొనియాడారు.

## రచ్చబండకు భూమిపూజ...శ్రీసేవానాదం ట్రస్ట్ దాతృత్వం



**మనుబోలు,జూన్25,ప్రభాతవార్త:**మండలంలోని మడనూరు గ్రామంలో శ్రీసేవానాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో రచ్చబండ నిర్మాణానికి భూమిపూజ,శంకస్తాపన నిర్వహించారు.బెంగుళూరులో వున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మాచిరెడ్డి శ్రీనాద్‌రెడ్డిని మడమనూరు గ్రామస్తులు రచ్చబండ నిర్మించాలని విజ్ఞప్తిచేశారు.ఆయన దాతృత్వంతో శ్రీసేవానాదం ట్రస్ట్ సేవలు మడమనూరుకు విస్తరించారు.పూజారి మాకుల సాయికుమార్‌శర్మ ఈభూమిపూజ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు బి.రామ్‌ప్రసాద్ చేతులమీదుగ శంకుస్తాపన జరిగింది.ఈసందర్బంగ ట్రస్ట్ సభ్యులు రామ్‌ప్రసాద్,కావేటి భార్గవ్,అడపాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతు తను సంపాదించిన డబ్బులతో సేవాభావంతో ఖర్చుచేస్తున్నాడని అన్నారు.ఇప్పటికే మనుబోలులో చెట్లునాటడం పేదవిద్యార్దులకు ఆర్ధిక సాయం షుమారు వందచోట్ల బెంచీలు వితరణ చేయడంలో శ్రీనాద్‌రెడ్డి తన దానగుణం చాటుకున్నారని చెప్పారు.ఆగ్రామస్తులు వెంకటరమణయ్య అడిగిన వెంటనే రచ్చనిర్మాణానికి వప్పుకున్న శ్రీనాద్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ట్రాస్ట్ సభ్యులు పల్లపర్తి మహీదర్‌రెడ్డి సేవానాదం ట్రస్ట్ సేవలను కొనసాగిస్తామని తెలిపారు. ట్రస్ట్ బృందం ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు.

## రమణయ్యకు ఘన సన్మానం



కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త : 1970వ సంవత్సరంలో ఎమర్జెన్సీ డే విధించిన అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రజలను ఎన్నో ఇబ్బందులుకు గురిచేయడమే కాకుండా ప్రశ్నించిన వారిని జైళ్లలో ఉంచి పోలీసులతో చిత్రహింసలకు గురిచేయడం జరిగింది. వారిలో కోవూరుకు చెందిన పేరిశెట్ల రమణయ్య నాటి ఎమర్జెన్సీ రోజుల్లో నెల్లూరు రెండవ పట్టణ పోలీసులు ఆయనను నానా చిత్రహింసలకు గురిచేశారని మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య పేర్కొన్నారు. కోవూరులోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఎమర్జెన్సీ డే సందర్భంగా రమణయ్యను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువాగా వ్యవహరించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ చర్యలకు నిరసన తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ నాటి ఎమర్జెన్సీని తీవ్రంగా ఖండిస్తూ రమణయ్యను గౌరవించి సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు పెంచలరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బారావు, నేతలు ఏ. జనార్ధన్, బి. మల్లికార్జున, ఎల్. సుబ్బారెడ్డి, హిందూ సంస్థ సాయకులు ఎన్. సుబ్బారావు, పి. జనార్ధన్‌రెడ్డి, నాగార్జున, తదితరులు ఉన్నారు.

## అనిల్ భాష మార్చుకో



**నెల్లూరు జూన్ 25, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సంస్కృతిక, సాంప్రదాయాలు, నైతిక విలువలు తెలియకుండా నోటికి ఎంతవస్తే అంత మాట్లాడుతున్న వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామని ప్రజలు బాధప డుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి. గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి.గిరిధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ మాట్లాడే భాష ఎందుకు మాట్లాడుతున్నా డోని పరిస్థితుల్లో ప్రజలు అనిల్‌ని చూసి నవ్వుకుంటున్నారన్నారు. లోకేష్‌ని వాడు, వీడు, ఒరేయ్ అంటే నీకు రాజకీయంగా ఎదుగుదల ఉందనుకుంటే అది అవాస్తమని, దాని వల్ల అనిల్ నీకు ఎలాంటి ఉపయోగం ఉండదని గిరిధర్‌రెడ్డి వెల్లడించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడితే ఇతర నుండి కూడా అదే భాష వస్తుందని, అలా కాకుండా నీ ఇష్టారాజ్యంగా నోరుందని కదాని మాట్లాడితే తిరిగి అంతకంటే ఎక్కువగా మేము మాట్లాడతామని గిరిధర్‌రెడ్డి హెచ్చరించాడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే లేపి లేపి కొడతా, బట్టలిప్పదీసి కొడతాని అంటున్నావని, ఎవరిని లేపికొడతావని అనిల్ నువ్వు దిష్టి గుమ్మడి కాయలు, టెంకాయలను కొట్టుకోవాల్సిందేనని అంతకుమించి మరేమీ చెయ్యలేవని ఏద్దేవా చేశాడు. రాబోయే రోజుల్లో మీపని అదే కదాని హేళన చేశారు. 2024 తరువాత వాటిని కొట్టుకోవాల్సిందే కదాన్నారు. మీ ప్రజా వ్యతిరేక విధానాల వల్లే నేడు చంద్రబాబునాయుడుని సీఎంగా చూసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క వైసీపీ నాయకుడు దిష్టి గుమ్మడి కాయలు, టెంకాయలు కొట్టుకోవాల్సిందేనని, అంతకంటే మీకు వేరే పని ఏమి ఉండదని, ఎందుకంటే ఆ పార్టీ కుండదని ఆయన జోస్యం చెప్పారు. బీద,రవిచంద్ర సౌమ్యుడు, మంచివాడు ఆయన ఎప్పుడు కూడా ఎవరిని కూడా అసభ్యంగా మాట్లాడిన దాఖలాలే లేవన్నారు. అలాంటి ఆయనను పట్టుకుని నీ నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదని, ఆయనని విమర్శించే స్థాయి కూడా నీకు లేదని హెచ్చరించారు. ఆత్మకూరులో లోకేష్ పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలుకుతున్న సమయంలో ఆ జనసందోహంలో కాలు బెణికిన రవిచంద్రను ఉద్దేశించి కుంటోడు అనడం సరికాదని హెచ్చరించాడు. పాదయాత్రలో నీరాజనాలు అందుకుంటున్న లోకేష్‌ని చూసి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కల్లుతాగిన కోతుల్లా చిందులు వేస్తున్నారని, అందులో అనిల్ కూడా ఒకరైయ్యారన్నారు. అనిల్ నీకు ఒక పాత మిత్రుడుగా చెపుతున్న ఇక ఉండేది 9నెలలే అవకాశం కాబట్టి, ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకో, తరువాత ఎలాగో నువ్వు ఎమ్మెల్యేగా గెలిచే ప్రసక్తే లేదని, ఉన్న కొద్దిరోజులైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని గిరిధర్‌రెడ్డి హితవు పలికాడు. ఈ సమావేశంలో ఆయనతోపాటు తాటి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## జగనన్న సురక్ష సర్వే పరిశీలించిన డ్వామా పీడి వెంకట్రావ్



సంగం జూన్ 25 ప్రభాతవార్త మండలకేంద్రాన్ని సంగంలో జగనన్న సురేక్ష సర్వేని డ్వామి పీడి వె ంకట్రావ్ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈ కార్యక్రమం చాలా మంచిదని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వాలింటర్లు,సచివాలయ సిబ్బంది,అధికారులతో కలిసి ఈ పధకంపైన ప్రజలకు అవగాహన కల్పించి పధకాన్ని విజయవంతం చేయాలని అన్నారు.23 వ తేదిని రాష్ట్ర ముఖ్యమ ంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు.జులై 1 క్యాంపు జరిగే నాటికి సర్వే పూర్తి చేసి ప్రజలకు సర్టిఫికేట్లు ఇవ ్వడం జరుగుతుందని అన్నారు.11 రకాల సర్టిపికేట్లు ఈకార్యక్రమంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రజలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి తహసిల్దార్ అశోక్, డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్ కుమార్ ,విఆర్ఒ రవిబాబు,సెక్రటరీ శ్రీకాంత్ సచివాలయ సిబ్బంది వాలింటరీలున్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే



అల్లూరు, జూన్ 25 ప్రభాతవార్త అల్లూరు ఆర్‌డిఆర్ కాలనీ నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రతి ఇంటికి వాలంటీర్లతో కలిసి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి తక్షణమే అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, అల్లూరు తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో శ్రీదేవి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, మునిరాజా, నిమ్మల భాస్కర్, షేక్ కరీముల్లాషా ఖాదర్,పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల కాలేజి హాస్టల్ సీటు కోసం ధరఖాస్తు చేసుకోండి



**బుచ్చి జూన్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బాలికల కాలేజి హాస్టల్‌లో సీట్లు ఉన్నాయని వాటి కోసం ధరఖాస్తు చేసుకోవాలని సంక్షేమాధికారి కామేశ్వరీ కోరారు. బాలికల హాస్టల్‌లో ఇంటర్ నుండి పిజి వరకు కాలేజి బాలికలు చేరవచ్చునని ఆమె తెలిపారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలుగ చేస్తుందని ఆమె చెప్పారు. కాలేజి చదువు చదవాలి అనేకునే బాలికలందరికి మండి అవకాశం అని ఆమె తెలి పారు.ప్రభుత్వం బాలికల కాలేజిని ఏర్పాటు చేసిందని విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి




కావలి, జూన్ 25 ప్రభాతవార్త గోరక్ష చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భారతీయ గోసంరక్షణ సంవర్దన పరిషత్ బాధ్యులు డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి కోట సురేంద్రరెడ్డి, సంఘటన కార్యదర్శి కె.సంజీవరెడ్డి, కోశాధికారి గునుపూడి సుబ్బరాయుడు గుప్తా, గౌరవాధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వరరెడ్డి, నగర అధ్యక్షులు కె.బాలాజీ, గ్రామీణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, నగర కోశాధికారి టి.లోకేష్‌రెడ్డి, బిజెపి నాయకులు వింతా రంగారెడ్డి, పద్మావతి శ్రీదేవి తదితరులు మాట్లాడారు.గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వ శాఖల అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. వేలాది గోవులను అక్రమంగా కబేళాలకు తరలిస్తున్నారన్నారు. గోవులను ఆటోలలో, లారీలలోనే కాకుండా క్లోజ్డ్ కంటైనర్‌లలో రవాణా చేస్తున్నారన్నారు. ఆవులతో పాటు ఆరోగ్యంగా వున్న ఎద్దులు, గేదెలు, దున్నలు, లేత దూడలను వధిస్తున్నారని దుయ్యబట్టారు.అధికారులు స్పందించి గోసంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

## తుమ్మలపెంట రోడ్డులో గుంతల్ని పూడ్చిన టిడిపి నేత మాలేపాటి



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డులో రాకపోకలకు ప్రమాద నిలయాలుగా మారిన గుంతల్ని ఆదివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తన స్వీయ నిధులతో మట్టితో పూడ్చేశారు. జెసిబితో మట్టిని తోలి గుంతలు లేకుండా రాకపోకలకు సుగమం చేసి వాహనచోదకుల,ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ఎంతో కాలంగా ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల రాకపోకలకు తుమ్మలపెంట రోడ్డు ఎంతో ఇబ్బందిగా వుందని మత్స్యకార ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఈ రోడ్డులో నిత్యం వాహనచోదకులు గుంతల్లో చిక్కుకొని కిందపడిపోయి అంగవైకల్యాలకు గురవుతున్నారన్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాల వల్ల ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ప్రజల అభ్యున్నతి కోసం తన స్వీయ నిధులు ఖర్చు పెట్టి జెసిబితో గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. తుమ్మలపెంట రోడ్డును అభివృద్ధి చేయాలని టిడిపి ఆధ్వర్యంలో బురదలో కూర్చొని పాలకుల, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడం జరిగిందన్నారు. ఆ నాడు మేము చేసిన నిరసన పట్ల అధికార పార్టీ నేతలు అవహేళన చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. ఈ రోడ్డును అడ్డంపెట్టుకొని అక్రమ లేఅవుట్ల ద్వారా వందల కోట్లు ఎమ్మెల్యే సంపాదించారన్నారు. 2018లో టిడిపి పాలనలో 15.50 కోట్లకు తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయన్నారు. ఎందుకు నిర్మాణం చేపట్ట లేదో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తుమ్మలపెంట రోడ్డులో ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించాలన్నదే తన ధ్యేయమన్నారు. వైసిపి బహిష్కృత నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆయన లేఅవుట్‌లో చండీయాగం చేసిన సందర్బంగా రోడ్డులో గ్రావెల్ పోయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. కావలి ఎమ్మెల్యేకు కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు రావడం లేదన్నారు. తుమ్మలపెంట బీచ్‌కు, 20 గ్రామాలకు తుమ్మలపెంట రోడ్డు ప్రధాన రహదారి అన్నారు. ఎమ్మెల్యే తన సుఖం కన్నా ప్రజల సుఖం చూడాలన్నారు.మత్స్యకారులపై అంత చిన్నచూపా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు చిత్తశుద్ధి లేదన్నారు. ఈ రోజు కూడా అక్రమ గ్రావెల్ లోడు లారీలు తిరుగుతూనే వున్నాయన్నారు. ఈ రోడ్డుపై ఎమ్మెల్యే కక్షగట్టుకున్నారా, నిధులు విడుదల కాలేదా కావలి ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మంచాల ప్రసాద్, గొట్టిపాటి రాము, తదితర నేతలు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి దంపతుల్ని పరామర్శించిన పసుపులేటి



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ఆర్యవైశ్య రాష్ట్ర ప్రముఖులు,టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి నివాసానికి ఆదివారం త్రిపుర కనస్ట్రక్షన్స్ చైర్మన్, పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడులు వెళ్లారు. గ్రంధి సతీమణి ఆరోగ్యం సరిగా లేక విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని వారు ఇంటికి వెళ్లి పరామర్శించారు. గ్రంధితో వారు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు, గ్రంధి కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆమె భర్త శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను పక్కాగ నిర్వహించండి

**వరికుంటపాడు,జూన్25,ప్రభాతవార్త:**జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగ నిర్వహించాలని కందుకూరు డివిజన్ డి.ఎల్.డి.ఒ పద్మజ అన్నారు.ఆదివారం మండలంలోని జి కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను తహసిల్‌దార్ సయ్యద్ ఇక్బాల్, ఎం.పి.డి.ఒతో కలసి ఆమె పరిశీలించారు.ప్రజలనుండి ఏమైనా సమస్యలు వున్నాయాయని అడిగితెలుసుకున్నారు.ప్రజలందరు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూసించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలు,తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యేను సత్కరించిన జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి



కావలి, జూన్ 25 ప్రభాతవార్త వైసిపి నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి తన అనుయాయులతో ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టడంతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దుశ్సాలువతో ఘనంగా సత్కరించి పూలబొకె అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేతో ఆయన ముచ్చటించారు.

## ఇంటికెళ్లి దాడి చేయడం అమానుషం



**చేజర్ల,జూన్25ప్రభాతవార్త:** చేజర్ల మండలం గాలిపాళెంలో ఓ కుటుంబంపై అధికారపార్టీ నాయకులు దాడి చేయడం అమానుషమని బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్యనాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా ప్రవర్తించి మహిళలని కూడా చూడకుండా గాయపరచడం సిగ్గుచేటన్నారు. రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన స్థల వివాదాన్ని పరిష్కరించాల్సింది పోయి ఏకంగా నాయకులే కర్రలతో దాడిచేసి గాయపరచడం దుర్మార్గమైన చర్య అన్నారు. రానున్న రోజుల్లో వైసిపి అధికారం కోల్పోతే వారిపై కూడా ఇలాగే దాడి చేయమని ఎదుటివాడికి నేర్పినట్లు ఉందన్నారు. వైసిపి నాయకుల పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. ఒక కుటుంబాన్ని ఏకంగా టార్గెట్ చేసి దాడి చేయడం సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తల కృష్ణయ్య పేర్కొన్నారు. దాడిచేసిన వారే తిరిగి బాధితులపై న కేసు పెట్టడం మరీ విడ్డూరంగా ఉందన్నారు . పోలీస్ అధికారులు విచారించి బాధితులకు సరైన న్యాయం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తెల్లబాటి వెంకటరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ను సద్వినియోగం చేసుకోండి - ఆర్‌డిఒ



**చేజర్ల,జూన్25ప్రభాతవార్త:** జగనన ్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూ రు ఆర్‌డిఒ కరుణకుమారి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె ఆదూరుపల్లిలో గడపగడపకు తిరిగారు. వాలంటీర్లు, అధికారులతో కలసి ఇల్లిల్లు తిరిగి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లను అందజేశారు. ముందుగా వాలంటీర్లు ఇల్లిల్లు తిరిగి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లను గుర్తిస్తారని అనంతరం వారికి అవసరమైన జనన, మరణ , కుల, ఆదాయ , స్థిరనివాస సర్టిఫికేట్లతోపాటు రేషన్‌కార్డుల్లో కొత్తగా చేర్పులు, మార్పులు లాంటి కార్యక్రమాలను ఉచితంగా , త్వరితగతిన ప్రజలకు అందించనున్నట్లు ఆమె తెలి పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కాలనీల్లో సమస్యలపై చర్చించారు.సర్పంచ్ చేవూరు నారాయణమ్మ, తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ, ఎంపిడిఒ కరిముల్లా, ఇఒపిఆర్‌డి రామయ్య, ఆర్ఐ సునీత, కార్యదర్శి అచ్చి ఆంజనేయులు, వెల్ఫేర్‌అసిస్టెంట్ కారుమంచి నరేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ జి.వినోద్‌కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

## తుమ్మలపెంట రోడ్డు మరమ్మతు పనులను అడ్డుకున్న ఆర్‌అండ్‌బి అధికారులు



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డు మరమ్మతుల్ని ఆదివారం చేపడుతున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని కావలి ఆర్‌అండ్‌బి ఎఇ భరత్‌రెడ్డి కలిసి పనులు ఆపాలని కోరారు. దీంతో చుట్టు వున్న ప్రజానీకం ఎందుకు పనులు అడ్డుకుంటున్నారని అధికారిని ప్రశ్నించారు. ప్రభుత్వం పనులు చేయలేదని చేసే వారిని అడ్డుకోవడం ఎంత వరకు న్యాయమని అధికారిని నిలదీశారు. ఆర్‌అండ్‌బి అధికారి భరత్‌రెడ్డి వారం రోజులు గడువు ఇవ్వాలని అప్పటి దాకా తుమ్మలపెంట రోడ్డు పనులు ఆపాలని కోరారు. వెంటనే మాలేపాటి మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలంటే ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఎందుకు అంత ద్వేషమో చెప్పాలన్నారు. నిర్మాణ పనులు నిమిత్తం కంకర, తదితర అవసరమైన పరికరాలు సిద్ధం చేసుకున్నానన్నారు. బుధవారం లోగా ఈ రోడ్డు మరమ్మతులు అధికారులు చేపట్టకపోతే తానే రోడ్డు నిర్మాణం చేపడతానని హెచ్చరికలు చేశారు. అంతేకాకుండా ఆర్‌అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తానని హెచ్చరికలు చేశారు. పనులను నిలిపివేశారు.

## అనంతమడుగులో జగనన్న సురక్ష సర్వే



సైదాపురం జూన్ 25ప్రభాతవార్త మండల పరిధిలోని అనంతమడుగు సచివాలయం పరిధిలో ఆదివారం ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు అడ్మిన్ ఆఫీసర్ పురుషోత్తమ్ శివకుమార్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడపను సందర్శించి ఆయా గృహస్తులకు ఏఏ సేవలు అసరమో వివరాలు స్వీకరించి యాప్‌లో రిజిష్టర్ చేశారు.ఆయా సర్టిఫికేట్లను జులై 1 వ తేది అనంతమడుగు సచివాలయంలో జరిగే సురక్ష కార్యక్రమంలో ప్రజా ప్రతినిదుల సమక్షంలో అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా పోలీస్ మిన్హాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆకాష్ మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలి



**సైదాపురం జూన్ 25 ప్రభాతవార్త** సైదాపురం పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల రాపూరు మండలం అక్కమాంబాపురం గ్రామానికి చెందిన వంగపాటి ఆకాష్‌రాం అనే దళిత యువకుడ్ని పోలీసులు చిత్రహింస పెట్టడంతో ఆత్మహత్యాయత్నం చేసుకొని మృతి చెందిన ఘటనపై కారుకులైన ఎస్ఐ,కానిస్టేబుల్స్ ,అమ్మాయికి సంబంధించిన కుటుంబసభ్యులను 24 గంటలలో అరెస్టు చేయాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అంబేద్కర్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మంగలపూరి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట మృతుని కుటుంబసభ్యులతో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మృతి చెందిన దళిత యువకుడు ఆకాష్‌రాం కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.కారకులైన వారిని 24 గంటలలో అరెస్టు చేయకపోతే ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణమాదిగ ఆదేశాలతో కార్యచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు.